




ఆర్ఎన్ఐ/2009/ 28733

స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 195 తిరుపతి తేది : గురువారం 12 జూన్ 2025 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISTRICTS


## నేడు 'తల్లికి వందనం'

- కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం' పథకానికి సీఎం ఆమోదం
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా ఈ పథకం అమలు
- చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి
- 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు జమ
- సూపర్ సిక్స్ హామీల్లో మరొకటి నెరవేరిందని మంత్రి లోకేశ్ వెల్లడి
- ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు

**అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 11 :**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ విద్యార్థుల తల్లులకు శుభవార్త అందించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకం అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. వీరి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం మొత్తం రూ. 8745 కోట్లు జమ చేయనుంది. ఒకటో తరగతిలో కొత్తగా

- మిగతా 2లో..

## విశాఖలో సివిల్ ఏవియేషన్
# యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

- కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన
- విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి
- విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం

**అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 11 :**

విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలో శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణాలు ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ అంశాలపై ఆయన ఎయిర్‌పోర్టు అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం వంటి అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్‌లు, ప్రయాణికుల లాంజ్‌లు వంటి ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి



కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు.

రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టుపై పని చేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని, దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తయితే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతం మేర కార్యకలాపాలు పెరిగాయని వివరించారు.

విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటి పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు.

## గత పాలన గాడి తప్పింది,
# సరిదిద్దుతున్నాం..

- ఏడాది పాలనపై మంత్రి నాదెండ్ల మనోహర్
- గత ఐదేళ్ల అరాచక పాలనతో గాడితప్పిన వ్యవస్థను సరిచేయడానికి సమయం పట్టింది
- దాదాపు 10 లక్షల కోట్ల అప్పులతో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం
- పెన్షన్లకు ఏటా 37 వేల కోట్లు, నెలనెలా ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నాం
- ధాన్యం కొనుగోలులో రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు, పారదర్శకతకు పెద్దపీట
- కూటమిలో జనసేన పార్టీకి ఎక్కువ బాధ్యత, పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ముందుకెళ్తాం
- కేంద్రం నుంచి రాష్ట్రానికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందుతోందంటున్న నాదెండ్ల




**అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 11 :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఆర్థికంగా కుదేలైందని, అటువంటి క్లిష్ట పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

**గత పాలన వైఫల్యాలు, ఆర్థిక సవాళ్లు**

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "గత ఐదేళ్ల అరాచక పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వాటిని తిరిగి ప్రజలకు జవాబుదారీగా మార్చడానికి కొంత సమయం పట్టింది. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నడూ లేనంతగా దెబ్బతింది. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులున్నాయి. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, రైతుల నుంచి కొన్న ధాన్యానికి కూడా డబ్బులు జమ చేయకపోవడం వంటివి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చాయి," అని వివరించారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పెన్షన్ల కోసం ఏటా 37 వేల కోట్ల రూపాయలు నగదు రూపంలో ఖర్చు చేయడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం వంటివి తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గుంతలమయమైన రహదారులను బాగుచేయడం, అమరావతి, పోలవరం

- మిగతా 2లో..



## మరో 2 రోజులు
# భారీ వర్షాలు

**అమరావతి -ఆంధ్రనాడు, జూన్ 11 :**

ఈశాన్య రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌ల మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని, దీని ప్రభావంతో మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగిలిన జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో శుక్ర వారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

## పంటలకు గిట్టుబాటు
# ధరల్లేక రైతుల ఆత్మహత్యలు

- రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు
- తమ పాలనలో రైతు రాజ్యం నడిచిందని, రైతులకు స్వర్ణయుగమని వ్యాఖ్య
- పొగాకు రైతులకు ధర తగ్గడం, కొనుగోళ్లు లేకపోవడంతో తీవ్ర నష్టమని ఆరోపణ
- రైతులను వెంటనే ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరిక



**అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 11 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం వారిని పట్టించుకునే స్థితిలో లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం అన్నదాతలకు శాపంగా పరిణమించిందని ఆయన అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా పొదిలిలోని పొగాకు బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని జగన్ విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందని, ప్రకాశం జిల్లాలోని పర్చూరు, కొండెపి ప్రాంతాల్లో ఇటీవలే ఇద్దరు రైతులు తనువు చాలించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సిన దయనీయ

- మిగతా 2లో..

## మంచి మాట

**మనం మాట్లాడే మాట ఎదుటి వ్యక్తి మనస్సును రంజింప చేయాలి.. రగిలించకూడదు. అప్పుడే ఆ మాటకు విలువ!**

# గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు**

వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెం చిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. "కూటమిలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదని, ముఖ్యమంత్రి చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ గారు మాకు ఎప్పుడూ సూచిస్తుంటారు. కూటమిలో జనసేన పార్టీకి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది, ఎందుకంటే మూడు పార్టీలు కలిసి రాష్ట్రానికి మంచి చేయాలన్నదే మా ఆకాంక్ష," అని మనోహర్ ఉద్ఘాటించారు.

**పౌరసరఫరాల శాఖలో సంస్కరణలు**

పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. "కష్టపడి పండించిన రైతుకు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే 12,800 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది ఒక అద్భుతమైన మార్పు. రేపటి నుంచి మధ్యాహ్న భోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 41,000 ప్రభుత్వ పాఠశాలలు, 3,900 సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు సన్న బియ్యాన్ని 25 కిలోల ప్యాకెట్లలో క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నాం. పాఠశాల విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టాం," అని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ విధానం విఫలమైందని, 9,260 వ్యాన్లు కొనుగోలు చేసి 1,650 కోట్ల ఆర్థిక నష్టం కలిగించారని ఆరోపించారు. తాము ఇప్పుడు 29,760 ఫెయిర్ ప్రైస్ షాపులను బలోపేతం చేసి, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు (15.74 లక్షల కుటుంబాలకు) నేరుగా ఇంటికే సరుకులు అందిస్తున్నామని, ఇప్పటికే 78% డెలివరీలు పూర్తయ్యాయని చెప్పారు.

**జనసేన భవిష్యత్ కార్యాచరణ**

తొలి ఏడాది ప్రభుత్వంపై దృష్టి సారించామని, రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ, వార్డు స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు.

"రాజకీయాల్లోకి కొత్త తరాన్ని తీసుకురావాలన్నది పవన్ కళ్యాణ్ గారి లక్ష్యం. యువతకు అవకాశాలు కల్పించి, రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాం," అని మనోహర్ భరోసా ఇచ్చారు. మొదటి ఏడాది ఊహించిన దానికన్నా ఎక్కువ ఆర్థిక, పరిపాలనా పరమైన ఇబ్బందులు ఎదురైనప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి పూర్తిస్థాయిలో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలకు మేలు చేయడమే తమ అంతిమ లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

# ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

## - ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్



**తిరుపతి-ఆంధ్రనాడు, జూన్ 11:** ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లుగా 10కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు, అతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి

ట్రూజెట్ సంస్థ విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు.

విజయవాడ- సింగపూర్, తిరుపతి - మస్కట్‌ల మధ్య కూడా త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు. ఖతార్ ఏవియేషన్ ఫండ్ భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఆసక్తి చూపుతోందని తెలిపారు.

# నేడు 'తల్లికి వందనం'

(మొదటి పేజీ తరువాయి

అడ్మిషన్ పొందే చిన్నారులతో పాటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, దీపం-2 పథకాల అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, తాజాగా 'తల్లికి వందనం' పథకం అమలుతో మరో ముఖ్యమైన హామీని నిలబెట్టుకున్నామని లోకేశ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ పథకానికి పచ్చజెండా ఊపడం సంతోషకరమని ఆయన అన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్: వైఎస్ షర్మిల



**కర్నూలు -ఆంధ్రనాడు, జూన్ 11:** ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శిం చారు. ఎప్పుడు అమలు చేస్తారో సిఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. గతంలో బిజెపికి జగన్ మోహన్‌రెడ్డి దత్తపుత్రుడిగా ఉన్నారని, ఇప్పుడు చంద్రబాబు, పవన్ మద్దతునిస్తు న్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తోందని, అంబేద్కర్‌ను అవమానిస్తోందని, అయినా ఆ పార్టీకే రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలూ మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. చంద్రబాబు పాలన సంవత్సరం పూర్తి చేసుకున్నా హామీలు అమలు చేయలేదన్నారు. అన్నదాతా సుఖీభవ, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ అని చెప్పి ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారన్నారు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారని, ఒక్క మహిళనైనా మహిళా శక్తిగా మార్చారా? అని ప్రశ్నించారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పి ఈ ఏడాదిలోనే రెండుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. రూ.17వేల కోట్ల భారం జనం నెత్తిన మోపారని విమర్శించారు.

# పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతుల ఆత్మహత్యలు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లో రైతులున్నారని ఆయన ఆరోపించారు.

**మాది రైతు రాజ్యం, ఇది దళారీల రాజ్యం**

తమ ప్రభుత్వ హయాంలో రైతు రాజ్యం నడిచిందని, అది రైతులకు స్వర్ణయుగమని జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందించామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతు భరోసా సాయం అందడం లేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయలతో పాటు మరో ఇరవై వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ గత ఏడాది ఆ ఇరవై వేల రూపాయలను ఎగ్గొట్టారని ఆరోపించారు. "మోదీ తన వాటా ఇచ్చారు, చంద్రబాబు మాత్రం ఎగనామం పెట్టారు" అని ఆయన అన్నారు. తమ హయాంలో ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించామని, అదనంగా పది వేల రూపాయల వరకు అందించామని తెలిపారు. పారదర్శకంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేశామని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) రైతులకు వెన్నెముకగా నిలిచాయని వివరించారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, మార్కెట్‌లో పోటీ పెంచి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశామన్నారు. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా, రాష్ట్రం తరఫున అనేక పంటలకు కనీస మద్దతు ధర కల్పించామని, ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఐదెకరాల మిర్చి రైతులకు నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు.

**కూటమి పాలనలో అంతా అధ్వానం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారని జగన్ ఆరోపించారు. దళారుల ప్రమేయం లేకుండా ఇప్పుడు పంటలు అమ్ముకునే పరిస్థితి లేదని, ఈ-క్రాప్ వ్యవస్థను నీరుగార్చారని విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారని, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు రైతుల కష్టాలను ప్రస్తావిస్తూ, 2023-24లో కిలో పొగాకు 366 రూపాయలకు అమ్ముడుపోగా, ఇప్పుడు 240 రూపాయలు కూడా రావడం లేదని అన్నారు. గతంలో క్వింటాల్ పొగాకు 24 వేల రూపాయలకు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడని తెలిపారు. 220 మిలియన్ టన్నుల పొగాకును సేకరించాల్సి ఉండగా, కేవలం 40 మిలియన్ టన్నులనే సేకరించారని, నాణ్యమైన హైగ్రేడ్ పొగాకుకు కూడా గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆరోపించారు.

పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు 80 వేల రూపాయల వరకు నష్టపోతున్నారని వివరించారు. తమ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మార్కెట్‌లో పోటీ పెంచామని, ఇప్పుడెందుకు ఆ పని చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మార్క్‌ఫెడ్ ఎందుకు వేలంలో పాల్గొనడం లేదని, చంద్రబాబుకు, దళారులకు మధ్య ఉన్న సంబంధాల వల్లే రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలే**

చంద్రబాబు పాలనలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి నెలకొందని జగన్ విమర్శించారు. పొగాకు వేసుకోమని చెప్పి ఇప్పుడు రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

## - మంత్రి లోకేశ్ సమక్షంలో సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీఎస్ఎస్ డీసీ అవగాహన ఒప్పందం
## - యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి సహకారం
## - ఒప్పందంలో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు

**అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 11 :**



యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ సైయెంట్, ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యామండలి)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించను న్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు.

ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషిచేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు.


**ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు**

ఈ ఒప్పందంలో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టిసారించనున్నారు. బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

విద్యార్థులు, అధ్యాపకుల్లో ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కోసం శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషిచేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్ గా ఏపీఎస్ఎస్ డీసీ వ్యవహరించనుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండీ, సీఈఓ జి.గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.రఘు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, సైయెంట్ సంస్థ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, ఏఐసీటీఈ వైస్ ఛైర్మన్, కేంద్ర విద్యాశాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ అభయ్ జేరే, సైయెంట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, కార్పొరేట్ ఫంక్షన్స్ హెడ్ డాక్టర్ పీఎన్ఎస్వీ నరసింహం, ఏఐసీటీఈ, కేంద్ర విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ దీపన్ సాహూ, బీవీఆర్ స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సీఈఓ డాక్టర్ సుధాకర్ పి. ఏపీ విట్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ఎస్.వి కోటా రెడ్డి, సైయెంట్ లిమిటెడ్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్స్ సీనియర్ డైరెక్టర్ కృష్ణ మోహన్ దీవి తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక స్వామివారిని దర్శించుకున్న తాటిపత్రి తేజ

### - డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన తాటిపత్రి తేజ



**కాణిపాకం- ఆంధ్రనాడు, జూన్ 11 :** కాణిపాక స్వామివారిని దర్శించుకున్న తాటిపత్రి తేజ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని తాటిపత్రి తేజ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం చిత్తూరు నగరంలోని స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద తాటిపత్రి తేజ ఆర్ అండ్ బి (ఎన్ హెచ్) డివిజన్ నందు గ్రేడ్ 2 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో నెల్లూరు సోమశిల డివిజన్-2 లో పనిచేసి ఇక్కడ బదిలీపై వచ్చారు. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# కురబలకోట తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.ధనంజయులు



**కురబలకోట - ఆంధ్రనాడు, జూన్ 11 :** కురబలకోట మండల నూతన తహసీల్దార్ గా కె.ధనంజయులు బుధవారం బాధ్యతలు చేపట్టారు.కురబలకోట ఇంఛార్జి తహసీల్దార్‌గా పనిచేస్తున్న తపస్వని నిమ్మనపల్లె ఇంచార్జ్ తహసీల్దార్ గా బదిలీ అయ్యారు.నూతన తహసీల్దార్ ను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలసుబ్రహ్మణ్యం మరియు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం దుశ్శాలువతో సన్మానించారు. తహసీల్దార్ రెవెన్యూ సిబ్బంది ని పరిచయం చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిస్కారం చేస్తామన్నారు.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.రానున్న విద్యా సంవత్సరానికి సర్టిఫికేట్ లు విద్యార్థులకు త్వరతిగతని పూర్తిచేయాలని సిబ్బందికి తెలిపారు. ప్రస్తుతం భూ సర్వే పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓలు రవీంద్ర, తులసి, సుస్మిత, శ్రీనివాసులు, ఖాదర్ భాష, ప్రతిమ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# స్వామి వారికి వెండి పూజా సామగ్రి విరాళం



**కాణిపాకం- ఆంధ్రనాడు, జూన్ 11 :** స్వామివారికి వెండి పూజ సామగ్రి విరాళం. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి వెండి బిందె, అర్చన పళ్లెం విరాళం సుమారు బరువు 1. కిలో 700 గ్రాములు, విలువ రూ.1,75, 000, దాత శివ భరద్వాజ్, వారి కుటుంబ సభ్యులు చిత్తూరు వాస్తవ్యులు, వీరు దేవస్థానం కార్య నిర్వహణా ధికారి కార్యాలయంలో ఈ.వో పెంచల కిషోర్‌కి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరిండెంట్ కోదండపాణి, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల సిబ్బందిని బోధనేతర పనులకు వాడుకోవద్దు


### - పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిఖరం నరహరి

**తిరుపతి- ఆంధ్రనాడు, జూన్ 11 :**

కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందన్న విషయం తెలిసిందే.అయితే మండల వనరుల కేంద్రాల నుండి బియ్యం, పుస్తకాలు, నోటు పుస్తకాలు,బూట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్వయంగా వచ్చి తీసుకెళ్లాలని ఒత్తిడి చేస్తున్నట్లు పేరెంట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి తెలిపారు. దీంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల చదువులు గాలికి వదిలి ఈ పనుల కోసం వెళ్లవలసి వస్తోందన్నారు. నిబంధనల ప్రకారం నోట్ పుస్తకాలు, పుస్తకాలు,బూట్లు మొదలైన విద్యాసామాగ్రిని మండల వనరుల కేంద్రం వారు పాఠశాల వద్దకే చేర్చాలి. వీటి రవాణాకు అయ్యే ఖర్చులను సైతం వీరికి ప్రభుత్వం చెల్లిస్తుంది. కానీ చాలాచోట్ల ఆయా సామాగ్రిని తెచ్చుకోవడానికి ఆటో చార్జీలు సైతం ఉపాధ్యాయులే చెల్లించవలసి వస్తోందన్నారు. కావున ఇవన్నీ ఆయా పాఠశాలకు చేర్చే విధంగా మండల వనరుల కేంద్రాలకు ఆదేశాలు ఇవ్వాలని అయన కోరారు. దీన్ని ఉల్లంఘిస్తే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూర్తిగా బడిలో ఉండి మా పిల్లలకు నాణ్యమైన చదువును అందించేలా చర్యలు తీసుకోండి అన్నారు. ఈ విషయంపై తక్షణం మండల విద్యాధికారులకు లకు రాతపూర్వక ఉత్తర్వులు జారీ చేసి మా పిల్లల విద్యాభివృద్ధికి చేయూత అందించాలని ఆయన కోరారు.

# వికసిత భారత్ - 2047 సాకారం దిశగా అడుగులు

### - అభివృద్ధిలో భారత ముఖచిత్రాన్ని మార్చిన ప్రధాని నరేంద్ర మోదీ
### - 20 సూత్రాల కార్యక్రమాల అమలు : ఛైర్మన్ లంకా దినకర్



**మదనపల్లి -ఆంధ్రనాడు, జూన్ 11:** ఏళ్ల పాలనా కాలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనతో ప్రపంచానికి భారత సామర్థ్యం చాటడం జరిగిందని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్, బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ప్రకటించారు.బుధవారం స్థానిక బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భారత ప్రజలు మూడుసార్లు వరుసగా ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీపై అచెంచల విశ్వాసాన్ని చూపి గెలిపించాలని తెలిపారు.అంత్యోదయ స్ఫూర్తితో సామాజిక,ఆర్థిక,పారిశ్రామిక అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తిచేసి ఆత్మ నిర్భర వికసిత్ భారత్ 2047 వైపు దేశం పయస్తోందన్నారు.పహాల్గాం ఉగ్రదాడుల తర్వాత ప్రపంచానికి భారత్ సామర్థ్యం చాటామని వివరించారు.మోదీ 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పుడు 11వ స్థానంలో ఉన్న భారత్ నేడు నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వ్యవస్థగా రూపుదాల్చిందన్నారు.రానున్న మూడు సంవత్సరాలలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించనున్నదని, దేశంలోని అన్నివర్గాల ప్రజల ఉపాధి,అభివృద్ధితోనే ఇది సాధ్యమ న్నారు. ప్రపంచంలోనే 49 శాతం వాటాతో డిజిటల్ లావాదేవీలు జరుగుతున్న దేశంగా భారత్ రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు.గత 11 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 1.2 లక్షల ఇండ్లు మంజూరు అయితే వాటిలో 97వేల ఇండ్లు నిర్మాణం మొదలుకాగా,47 వేలకుపైగా పూర్తి కావడం జరిగిందని వివరించారు.స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా వ్యక్తిగత సమూహ మరుగుదొడ్ల నిర్మాణం డోర్ టు డోర్ చెత్త సేకరణ,వేస్ట్ ప్రాసెసింగ్,అమృత్ 1, 2.0 ల్లో అన్నమయ్య జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో వివిధ కార్యక్రమాలు నడుస్తున్నాయని వెల్లడించారు. అదే క్రమంలో భారత్ మాల ఫేస్ టు క్రింద మదనపల్లె - పీలేరు, పీలేరు - చెర్లోపల్లి వరకు ఎన్.హెచ్ 71 నాలుగు లైన్లు విస్తరణ,అమృత్ పథకంలో మదనపల్లిలో నీటి కనెక్షన్లు, పార్కుల అభివృద్ధి చేయడం జరిగింది.అలాగే జిల్లా వ్యవసాయ ఉద్యానవన, పరిశ్రమల అధికారులతో టమోటా రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలకు ప్రణాళికలు చేయడంపైన సమీక్ష నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసిత్ భారత లక్ష్యం ముఖ్యమంత్రి చంద్రబాబు అకాంక్ష స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రణాళికలు జరుగుతూ రాష్ట్ర, దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ వికసిత అన్నమయ్య జిల్లా పాత్ర ప్రాముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్,స్టేట్ కమిటీ మెంబర్ మరియు జిల్లా ఇన్చార్జ్ చంద్రమౌళి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ ఇన్‌చార్జి కిరణ్ కుమార్, భువనేశ్వరి సత్య, పిల్లస్వామి నాయక్, కిరణ్ కుమార్, నాగరాజ, బాలజ్యోతి, జెకె వర్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధి లేదా...?

### - అభివృద్ధికి ఆమడ దూరంలో అన్నమయ్య జిల్లా
### - 23న సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆందోళన



**మదనపల్లి -ఆంధ్రనాడు, జూన్ 11:** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఐ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం కరపత్రాలను సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబ,నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పాటై నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నోచుకున్న పాపాన పోలేదన్నారు.ప్రాజెక్టుల విషయంలో కానీ, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి పనులు, విద్యా, వైద్యం అన్నిట్లో కూడా అవకాశాలు ఉన్నంత మేరకు కూడా జిల్లా అభివృద్ధి కాలేదన్నారు.దశాబ్దాలకు గడుస్తున్న హంద్రీనీవా కాలువ పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని, గాలేరు నగరి కాల్వపనులు ప్రారంభం కాలేదని, తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించలేదని,వెలుగల్లు,జరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని,కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వేలైను పనులు ప్రారంభించాలని,మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తిచేయాలని,మదనపల్లి ప్రాంతంలో టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మదనపల్లి నుండి రామసముద్రంకి, ఇటు నిమ్మనపల్లికి డబుల్ రోడ్డును ప్రారంభించాలని,ఈ జిల్లాలో నెలకొన్న సమస్యలపైన సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 23వ తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ ఆందోళన కార్య క్రమాల్లో ప్రజలందరూ భాగ స్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుమల, దేవా, మస్తాన్, ముబారక్, చలపతి నాయుడు ఇంద్రాణి, జానకమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి తెప్పోత్సవాలు

### - గరుడ వాహనంపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు





**తిరుపతి-ఆంధ్రనాడు,జూన్ 11 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిశాయి. ఐదోరోజుల పాటు తెప్పోత్సవాలను నిర్వహించారు. చివరి రోజు పద్మ సరోవరంలో శ్రీ పద్మావతీ అమ్మవారు తెప్పపై ఏడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది.

**గరుడ వాహనంపై శ్రీ పద్మావతీ అమ్మవారు:**

అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గరుడ వాహనంపై ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# 12 గంటల పాటు నిర్విరామంగా ఉపనిషత్తుల సందేశం

### - ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు

**తిరుపతి-ఆంధ్రనాడు, జూన్ 11:** తిరుపతి తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో జాతీయ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో జూన్ 11న తిరుపతి అన్నమాచార్య కళా మందిరంలో ఉదయం 07.గం.ల నుండి రాత్రి 07.00 గం.ల వరకు నిర్విరామంగా ఉపనిషత్తుల సందేశంపై వ్యాఖ్యానం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌరాణిక శిరోమణి మరియు ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ పొన్నా కృష్ణమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 12 గం.ల పాటు నిర్విరామంగా వ్యాఖ్యాతగా వ్యవహ రించినందుకు లండన్ కు చెందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు అయింది. 12 గం.ల పాటు తైత్తిరీయోపనిషత్, మాండూక్యోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, కేనోపనిషత్తు, ఐతరేయోపనిషత్తు, కఠోపనిషత్తు అంశాలపై వ్యాఖ్యానం చేశారు. తైత్తిరీయోపనిషత్ లో శిక్షావల్లి, బ్రహ్మవల్లి, భృగువల్లి అంశాలను, మాండూక్యోపనిషత్తులో లోకం, ప్రాణులు, భగవంతుడు ఒక్కటే అనే మహోన్నత సత్యం అనే అంశాన్ని, ప్రశ్నోపనిషత్తులో ప్రాణులు ఎక్కడ్నించి ఉద్భవించాయి, మనిషిలో ఏఏ శక్తులు ఉన్నాయి, ఏఏ శక్తులు పనిచేస్తాయి, ఓంకార ధ్యానం అంటే ఏమిటి, ఆత్మ ఎక్కడ ఉంది అనే అంశాలను, కేనోపనిషత్తులో శరీరం జీవించడం, మనస్సు పని చేయడం తదితర అంశాలను, ఐతరేయోపనిషత్తులో తల్లి నుంచి శరీరాన్ని తండ్రి నుండి ప్రాణాన్ని పొందే మనిషిలో భగవంతుడు ఆత్మగా ప్రవే శించడం, కఠోపనిషత్తులో విద్యార్థి యొక్క ఆత్మగౌరవం సర్వ శ్రేయోభిలాషత్వం, మనిషి చనిపోయిన తర్వాత ఏమవుతారు, మరణాన్ని జయించడం ఎలా అనే విష యాలపై నిర్విరామంగా 12 గంటల పాటు ఉపనిషత్తుల సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి జాతీయ గీతా ప్రచార సమితి ప్రతినిధులుశ్రీ రాజబోయన వెంకటేశ్వర్లు, ఎస్వీ వేద విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుల్లపల్లి శ్రీ రామకృష్ణ మూర్తి, శ్రీ రామకృష్ణ మఠం నుండి పూజ్య శ్రీ శ్రీ శ్రీ స్వామి సుకృతానంద, శ్రీ లలిత పీఠం వ్యవస్థాపక పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానంద గిరి స్వామి వారు, తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల, ఎనలిస్ట్ కృష్ణంరాజులను అరెస్టు చేయాలి



## - మహిళలను కించపరచడం హేయమైన చర్య
## - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్

**అమరావతి –ఆంధ్రనాడు, జూన్ 11 :** అమరావతి రాజధాని మహిళలను సంకరజాతి అంటూ మహిళలను కించపరిచే విధంగా వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. మహిళలను సంకరజాతి అన్న సజ్జలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆయన డీజీపీకి ఫిర్యాదు చేశారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సాక్షి ఎనలిస్ట్ కృష్ణంరాజు మహిళలపై చేసిన వ్యాఖ్యలపై జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు ఇప్పటివరకు నోరు తెరవకపోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. సజ్జల రామకృష్ణరెడ్డి కృష్ణంరాజులు మహిళలపై చేసిన వ్యాఖ్యలు తప్పని జగన్ రెడ్డి భారతి రెడ్డిలు ఎందుకు చెప్పలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. సభ్య సమాజం తలదించుకునేలా సంస్కారహీనంతో చిల్లర మాటలు మాట్లాడే నేతలు రాజకీయంగా కనుమరుగవుతారని ఆపార్టీలు అంత రించిపోవడం ఖాయమని ఆయన అన్నారు. ఐదేళ్లు గత జగన్ పాలనలో పుట్టలో నుంచి పాములు బయటకు వచ్చినట్టు వైసిపి నేతల కుంభకోణాలు రోజుకొకటి బయటికి వస్తున్నాయని ఆయన విమర్శించారు. మద్యం కుంభకోణం, ఏపీపీఎస్సీ కుంభకోణం, భూముల కుంభకోణం, ఇసుక అక్రమాలు, వైసిపి నేతల, అరాచకాలు వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నీచాతి, నీచంగా మాట్లాడుతున్నారని తలదించుకునేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ నేతలు కనీసం పశ్చాతాపం వ్యక్తం చేయ కుండా నియంత్రత్తంతోనే ఇదే దారిలో మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. జాతీయ మహిళా కమిషన్ సైతం కృష్ణంరాజు మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి మాత్రం నోరు మెదపకపోవడం దేనికి సంకేతం అన్నారు. మహిళలపై కనీస గౌరవం లేకుండా మొన్న రాష్ట్ర మహిళను వేశ్యలతో పోల్చారని నిన్న సంకరజాతితో పోల్చిన వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి సంఘవిద్రోహ శక్తిగా మారాడని ఎవరు కళ్ళల్లో ఆనందం చూడటానికి ఇటువంటి వ్యాఖ్యలు సజ్జల చేశాడని ఆయన ప్రశ్నించారు. నిరసనలు తెలుపుతున్న వారంతా సంకరజాతి వారు పిచాచులు రాక్షసులని నోరు పారేసుకుంటున్న సజ్జలది మానవజాతి కాదా అనే అనుమానం వస్తుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే కుక్క బిస్కెట్ల కోసం మహిళలు నాగవరం పరిచిన సజ్జల రామకృష్ణారెడ్డి అసలైన సంకరజాతి అని ఆయన అన్నారు.

రాష్ట్ర మహిళలను వేశ్యలతో పోల్చిన ఖండించని సజ్జలే సంకరజాతి అని ఆయన అన్నారు. తల్లిని చెల్లిని మెడ పట్టి గెంటిన తాడేపల్లి పెద్దలది శంకరజాతి కాదా అని ఆయన విమర్శించారు కమిషన్ల కోసం కల్తీ మందులు వెక్కిరించి 30వేల మంది మహిళల తాళిబొట్లు తెంచిన వైసీపీ లిక్కర్ మాఫియా అనే సంకరజాతి అంటారని ఆయన విమర్శించారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం చేసి మైనారి టీలపై ఆక్రమ కేసులతో వేధించిన వైసిపి నేతలే సంకజాతి అన్నారు. రాష్ట్రంలో 27 దళిత పథకాలను 16 ఎస్టి పథకాలను 30 బీసీ పథకాలను 11 మైనార్టీ పథకాలను జగన్ రద్దుచేసి సంక్షేమ ఫలాలను దూరం చేసిన వైసీపీ నేతలే సంకరజాతులే అని ఆయన ప్రశ్నించారు. పేదల రేషన్ బియ్యాన్ని మాయ చేసి విదేశాలకు తరలించిన వారు సెంటు పట్టా సెంటు పట్టాల పేరుతో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల భూములు లాక్కున్నవారు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా కమిషన్ తీసుకున్న వైసీపీ నేతలు సంకరజాతి కాదా అని ఆయన ప్రశ్నించారు. సొంత బాబాయి హత్య కేసులో నిధులను కాపాడుతున్న వారిని గొడ్డలి పోటుగా ప్రచారం చేసిన వారిని సొంత చెల్లికి న్యాయం చేయలేని వారిని ఏ జాతి అని పిలుస్తారో చెప్పండి అని ఆయన అన్నారు. వైసిపి హయాంలో కండ కావరంతో అధికార మదంతో వాడు, వీడు నలుకుతాము, చంపుతాము భూస్థాపం చేస్తాము, అడ్రస్ లేకుండా చేస్తాము అని మాట్లాడిన వైసీపీ నేతలు ఏమని పిలుస్తారు చెప్పండి అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేతలు వ్యవహరించిన తీరును వారు మాట్లాడుతున్న మాటలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారని అందుకే రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు పరిమితం చేసిన ఇంకా జగన్ కు, వైసిపి నేతలకు సిగ్గు రాలేదని ఆయన విమర్శించారు. తప్పు చేసిన వారికి చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరించిన వారందరికీ శిక్ష తప్పదన్నారు. వైసీపీ నేతలందరు త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదని పాతర్ల రమేష్ అన్నారు.

## అత్యంత వైభవంగా చిప్పిలి పాలేటి గంగమ్మ జాతర

**- హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా**
**- టిడిపి నాయకులు చెంద్రాయుడు, జెసిబి వేణులచే అపూర్వ స్వాగతం**



**మదనపల్లి –ఆంధ్రనాడు, జూన్ 11:** మండలంలోని పొన్నిటిపాలెం పంచాయతీ,చిప్పిలి నందు వెలసిన శ్రీ పాలేటి గంగమ్మ జాతర మంగళవారం రాత్రి, బుధవారం పగలు అత్యంత వైభవంగా జరిగింది. ఈ జాతరకు స్థానిక టిడిపి నాయకులు చెంద్రాయుడు, జెసిబి వేణుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరయ్యారు. ఇందులో భాగంగా అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్కెలు తీర్చే కల్పవల్లి,వరాలిచ్చే తల్లిగా శ్రీ పాలేటి గంగమ్మ ప్రసిద్ధిగాంచారన్నారు. అంతేకాకుండా అమ్మవారి జాతరను బ్రహ్మాండంగా నిర్వహించారని కితాబునిచ్చారు. అమ్మవారి కృపాకటాక్షలతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిశెట్టి వెంకటరమణ, సిద్ధప్ప, ఆనంద్, సిద్ధార్థ, పెద్దోడు, రజిని, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేసిన హెల్పింగ్ మైండ్స్

**- 2025 సంవత్సరం గోల్డెన్ థీం ఆర్ట్స్‌తో అడుగులు**
**- రక్తదాన శిబిరాలు, ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలకు శ్రీకారం**




**మదనపల్లి –ఆంధ్రనాడు, జూన్ 11:** ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు. జూన్ 12న మదనపల్లిలో సాల్ట్ ఆర్ట్,జూన్ 13న మదనపల్లి బెంగ ళూరు బస్టాండులో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్తవర్గీకరణ, జూన్ 14న గుర్రం కొండలో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్త వర్గీకరణ, జూన్ 15న ములకలచెరువులో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు షెడ్యూల్ నేడు విడుదల చేశారు. రక్తనిధి కేంద్రాల్లో రక్తం కొరత లేకుండా ఆరోగ్యవంతులైన యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తమ బ్లడ్ గ్రూప్స్ కూడా తెలుసుకొని ఉండటం వల్ల అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి వీలుగా ఉంటుందని గత 12 ఏళ్ల నుండి వేలాదిమందిచే రక్తదానం చేపించినటువంటి హెల్పింగ్ మైండ్స్ సంస్థ 2025 సంవత్సరం గోల్డెన్ అర్ట్స్ థీంతో పలు సేవాకార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.

## పాఠశాలలు, హాస్టళ్ళకు సన్న బియ్యం

**- బియ్యం పక్కదారి పట్టకుండా క్యూఆర్ కోడ్ అమలు**
**- జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**




**తిరుపతి కలెక్టరేట్ –ఆంధ్రనాడు, జూన్ 11 :** నేటి నుండి తిరుపతి జిల్లాలో పాఠశాలలు, హాస్టల్లలో మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం ఆర్అండ్ఆర్ రకంతో నాణ్యతగా పిల్లలకు మంచి ఆహారాన్ని అందించే గొప్ప కార్యక్రమం చేపడుతున్నామని, బియ్యం క్యూఆర్ కోడ్ తో పక్కదారి పట్టకుండా చర్యలు చేపడుతున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెసి వివరిస్తూ ప్రభుత్వం కేటాయింపుల ప్రకారం తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ వసతి గృహాలకు సన్న రకం ఫైన్ వెరైటీ బియ్యమును (బిపిఎల్ రకం) 25 కేజీల ప్యాకింగ్ చేసి సరఫరా చేయుటకు ఏర్పాటు చేయడమైనదని, జిల్లాలోని 1867 పాఠశాలలకు 7614 ప్యాకెట్లు, ప్రభుత్వ హాస్టళ్లకు 9400 ప్యాకెట్లు, తిరుపతిలోని ఇస్కాన్ వారి ద్వారా మధ్యాహ్న భోజన పథకంనకు 3377 ప్యాకెట్లు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకంనకు 1353 ప్యాకెట్ మొత్తముగా 21744 ప్యాకెట్లు జిల్లాలోని స్కూళ్లకు, ప్రభుత్వ హాస్టల్స్ కు చేరవేయడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం బియ్యము పక్కదారి పట్టకుండా ప్రతి ప్యాకెట్ పై క్యూఆర్ కోడ్ పద్ధతిని అమలు చేయడమైనదని, ఏ ఎమ్మెల్ఎస్ పాయింట్ నుండి బియ్యం వచ్చిందని ట్రాకింగ్ డిజిటల్ గా చేయగలగొచ్చని తెలిపారు. పాఠశాల వారు కూడా ప్యాకెట్ తనిఖీ చేసుకొని తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ మంచి కార్యక్రమం చేపట్టడం జరుగుతొందని తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ రబీ సీజన్లలో గత మూడేళ్లలో మొట్ట మొదటి సారిగా 95000 మెట్రిక్ టన్నుల సేకరణ చేయడం జరిగిందనీ అన్నారు. ఈ రకమైన సన్న బియ్యం 8 జిల్లాలకు తిరుపతి చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లా పుట్టపర్తి నెల్లూరు అనంతపురం జిల్లాలకు సరఫరా చేయగలుగు తున్నామని తెలిపారు. గత 15 రోజుల నుండి ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపట్టి రేపటినుండి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.



## పాకాలకు సీసీ రోడ్లతో మహర్దశ

**పాకాల–ఆంధ్రనాడు, జూన్ 11:** చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల మండలానికి సిసి రోడ్లతో మహర్దశ వచ్చిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల మండలంలోని రమణయ్యగారిపల్లి, మొగరాల, ఊటువంక గ్రామాలలో సి.సి రోడ్లను స్థానిక నాయకుల సమక్షంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే నానికి స్థానిక ప్రజలు,నాయకులు ఘన స్వాగతం పలికారు. రమణయ్యగారి పల్లిలో 1.62 కోట్లతో సి.సిరోడ్డు, మొగరాల గ్రామంలో 1.20 కోట్లు రూపాయలతో సి.సి రోడ్డు, ఊటువంక సి.సి రోడ్డును 40 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా అన్నీ విధాలుగా చర్యలు చేపడతామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం,ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి–ఆంధ్రనాడు,జూన్ 11:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం రాత్రి 7.30గం.లకు శ్రీ ప్రసన్న వేంకటే శ్వరస్వామి వారు గరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తు లను అనుగ్ర హించారు. రాత్రి 7.30 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగు నా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 – 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 గం. నుండి 5.30 గం.ల వరకు శ్రీవారిని ఊంజల్ మండపమునకు వేంచేపు చేశారు. సా. 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం రాత్రి 7.30 గం.లకు గరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. గరుడ సేవను తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. జూన్ 12న గురువారం ఉదయం 8.00 గం.లకు హనుమంత వాహనంపై స్వామి వారు వివరించనున్నారు. వాహన సేవలో టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, డిఎల్వో వరప్రసాద్ రావు, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, వీజీవో సురేంద్ర, హెల్త్ ఆఫీసర్, డా. సునీల్ కుమార్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.


## గంగమ్మ జాతరలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



**ఐరాల – ఆంధ్రనాడు, జూన్ 11 :** గంగాధర నియోజవర్గం, పెనుమూరు మండలం, జెట్టిగుండ్లపల్లి గ్రామంలో గంగమ్మ జాతర కన్నుల పండుగగా జరిగింది. జెట్టిగుండ్లపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ అమ్మవారిని దర్శించి ఆశీస్సులు అందు కున్నారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఐరాల మండలం టిడిపి అధ్యక్షులు గంగారపు హరిబాబు చౌదరి, కాణిపాకం మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయి నీటి అవార్డుకు కొత్తవారిపల్లె ప్రాజెక్టు ఎంపిక

**- పంచాయతీలో పర్యటించిన కేంద్ర బృందం**



**మదనపల్లి –ఆంధ్రనాడు, జూన్ 11:** అన్నమయ్య జిల్లా,మదన పల్లి మండలము కొత్తవారిపల్లి ప్రాజెక్టు (2021–22)వ సంవస్సరంలో శాంక్షన్ అయింది. ప్రాజెక్ట్ పరిధిలోని దుబ్బిగానిపల్లి (గ్రామపంచాయితీని) 6వ జాతీయ నీటి అవార్డు ఎంపిక కొరకు మన జిల్లాలో ప్రాథమికంగా దుబ్బిగానిపల్లి గ్రామ పంచాయతి మరియు నీటి నిలువ,నీటి సంరక్షణకు సంబంధించి ఎన్నిక చేయడం జరిగింది.ఇందుకుగాను ఈ గ్రామంలో జరిగిన నీటి సంరక్షణకు సంబంధించి జరిగిన పనులను పరిశీలించడానికి బుధవారం కేంద్ర బృందం సందర్శించిం ది.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు ఎస్.కే.ఎం.డి తాజ్ బాషా (సైంటిస్ట్),సిడబ్ల్యుసి ఏఈ సత్యమూర్తి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకటరత్నం,వాటర్ షెడ్ ఏపిడి లక్ష్మీనరసయ్య,సర్పంచ్ బుడ్డయ్య,ఉపసర్పంచ్ సుధాకర్,దుబ్బిగానిపల్లి పంచాయతీ టిడిపి ఇన్చార్జ్ రాజగోపాల్,ప్రాజెక్టు ఆఫీసర్ ఖాజా మొయినుద్దీన్,జేఈ ప్రత్యూష,టెక్నికల్ ఆఫీసర్ మల్లికార్జున,జె అండ్ సిబి టెక్నికల్ ఆఫీసర్ కార్యమణి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

**- రోజంతా అన్నదానం**
**- కూడలిలో జానపద పాటలతో కోలాటాల నృత్యం**




**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, జూన్ 11:** మండలంలోని గౌనీతిమ్మేపల్లి గ్రామానికి చెందిన కృష్ణప్ప కుమారుడు సుబ్రమణ్యం అనే యువకుడికి కొన్ని ఏళ్లుగా అమ్మవారు తన శరీరం నిండి వాక్ చెబుతున్నాడు. ఇతని వాక్ అమ్మవారి భక్తులకు ఫలించి గుడి వద్ద ప్రతి మంగళ, శుక్ర, విశేష రోజుల్లో క్యూ కడుతున్నారు. హాస్పిటల్‌లో నయం కానీ కొన్ని వ్యాధులు రోజుల వ్యవధిలో నయం అవుతున్నాయి. వ్యాపారాభివృద్ధికి, మానసిక రుగ్మతలకు చక్కటి పరిష్కారం దొరుకుతుందని గుడి వద్దకు వచ్చే భక్తులకు చెబుతున్నారు. చిన్న పిల్లలకు వచ్చే సమస్యలను మనం సకాలంలో పసిగట్టలేం. కానీ ఈ గుడి వద్ద వారికి చక్కటి పరిష్కారం దొరుకుతున్నది. ఇక్కడ లభించే ఫలితం అందరి నోటా పండటంతో మూడు రాష్ట్రాల నుండి అమ్మవారి భక్తులు క్యూ కడుతున్నారు. బుధువారం పౌర్ణమీ కావడంతో గుడి వద్ద కోలాటాలు, జానపద పాటలతో నృత్యాలు అలరించారు. ఈ నృత్యాలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామస్థులు గుమికూడారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గుడి ఆవరణంలో భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తలుచుకుంటే కోర్కెలు తీరే అమ్మవారిగా బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. విశేష రోజుల్లో ఇక్కడ సందడిగా మారింది.

# పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా

**- మండల విద్యాశాఖ అధికారులు వెల్లడి**



**బి.కొత్తకోట - ఆంధ్రనాడు, జూన్ 11:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు నేటి నుండి పునఃప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రేపటి నుండి సన్నబియ్యం అందజేయచున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలానే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మండలంలో అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులకు రుచికరమైన భోజనం అందజేయడంలో భాగంగా సన్నబియ్యాన్ని పాఠశాలలకు చేరవేసుకున్నా రన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు.

# అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్



**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, జూన్ 11:** అంబేద్కర్ బొమ్మ పెట్టాం. కానీ కమ్యూనిటీ హాల్ లేదు. నిర్మించుకోవాలి అంటే భూ స్వాములు కనుకరించాలి కానీ అది సాధ్యం కాదు. కానీ ప్రయత్నం చెయ్యాలి, మళ్ళీ దైవ నిర్ణయం అంటూ ఓటేరుపాల్యానికి చెందిన సౌందరాజన్ పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం మెట్లెక్కారు. స్పందనలో అర్జీ రూపంలో తన గోడును విన్నవించారు. అతని పిర్యాదుతో బైరెడ్డిపల్లి రెవెన్యూ కార్యాలయం బుధువారం ఓటరు పాళ్యం గ్రామ బాట పట్టింది. నెలకొన్న సమస్యపై మండల తహసీల్దార్ ప్రసన్న కుమార్, వి ఆర్ ఓ జయకుమార్ అరా తీశారు. ప్రజలు ఎన్నుకొన్న వైస్సార్ సీపీ నాయకుడే అడ్డుకున్నారని గ్రామస్థులు మండి పడ్డారు. కనీసం బడుగు బలహీన వర్గాలు కోసం రాజ్యాగం రాసిన అంభేత్కర్ భవనం నిర్మించుకోలేక పోతున్నాం. ఇది చాలా బాధాకరం, అవమానకరం ప్రతి జై భీం బిడ్డ మేల్కోవాలని, మన హక్కుల కోసం పోరాడే సమయం ఆసన్నమైందని సౌందరాజన్ ఆంధ్ర నాడు తెలుగు దిన పత్రిక ద్వారా నెల్లిపట్ల పంచాయితీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరికైనా చెప్పుకో అంభేత్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి వీలు లేదని వైకాపా నాయకుడు బెదిరిస్తున్నాడని వాట్సప్ లో సందేహం ప్రచారం చేశారు.

# రొచ్చురొచ్చుగా మారిన రంగసముద్రం రోడ్డు

**- మరమ్మతులు చేయాలని ప్రజలకు వేడుకోలు**



**బి.కొత్తకోట - ఆంధ్రనాడు, జూన్ 11:** పట్టణంలోని రంగసముద్రం రోడ్డులోని ప్రభుత్వ పశువులు ఆసుపత్రికి సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీంతో ద్విచక్ర వాహనాలు మరియు ప్రజలు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా పూర్తిగా గుంతలమయంగా మారింది. మరీ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు బారిన పడే అవకాశం ఎక్కువ ఉంది. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో రోడ్డు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని, ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయిస్తే బాగుంటుందన్నారు. లేకుంటే వరిపంట నాటేందుకు వీలుగా బురదమయంగా మారిందని స్థానిక ప్రజలు తమ ఆవేదం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మద్యం బార్లు అరికట్టడంలో

# ఎక్సైజ్ మీనామేషాలు ఎందుకు..?

**- మండల సర్వసభ్య సమావేశంలో గ్రామసర్పంచ్ రవిరెడ్డి**




**సత్యవేడు - ఆంధ్రనాడు, జూన్ 11:** అక్రమ మద్యం బార్లు అరికట్టడంలో సంబంధిత నాగలాపురం ఎక్సైజ్ అధికారులు మీనా మీసాలు లెక్కించడం ఎందుకని గ్రామ సర్పంచ్ రవిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన పరిపాలన అధికారి త్రివిక్రమ రావు పర్యవేక్షణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ వివిధ శాఖల ప్రగతిపై ఆయా అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖపై చర్చ ప్రారంభం గాక సంబంధిత అధికారులు ఎవరు సమావేశానికి హాజరు కాలేదు. అయినా కూడా దాసుకుప్పం గ్రామ సర్పంచ్ రవి రెడ్డి దీనిపై జోక్యం చేసుకొని మద్యం షాపుల వద్ద అక్రమ బార్లు నిర్వహణను ప్రస్తావించారు. ఒక్క దాసుకుప్పం ప్రాంతంలో నడుస్తున్న ఐదు మద్యం షాపుల వద్ద అక్రమ బార్లు కొనసాగుతున్నట్టు ఆరోపించారు. దాదాపు 24 చిల్లర దుకాణం యజమానులే ఎలాంటి అనుమతులు లేకుండా బార్లను నడిపిస్తున్నారన్నారు. అక్రమ బార్లు యజమాని నుంచి నెలసరి మామూళ్లు అందుతుండడం వల్లే వీటిని అరికట్టడంలో నాగలాపురం ఎక్సైజ్ అధికారులు విఫలమవుతున్నట్టు ధ్వజమెత్తారు. ఇదే గాక రోడ్డుకు ఇరువైపులా ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణకు గురి అవుతున్న అధికారులు చోద్యం చూడడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యానవనానికి సంబంధించిన చర్చలో రాజగోపాలపురం సర్పంచ్ మధురాజు జోక్యం చేసుకొని పూల తోట పెంపకం, కూరగాయల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన పథకాలను రైతులకు వివరించి లబ్ధి పొందేటట్టు చూడాలని ఉద్యానవన అధికారిని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన టన్ను ఎనిమిది వేల రూపాయలకు తోతాపురి మామిడిని పాలగుంట కంపెనీ యాజమాన్యం తీసుకోవడం లేదని పుదుకుప్పం ఎంపిటిసి సరవన సభ అధ్యక్షులకు విన్నవించారు. మండలంలో ఈ విద్యా సంవత్సరం నుంచి 12 మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రారంభం అవుతుందని ఎంఈఓ 2 ఉష పేర్కొన్నారు. అలాగే కన్నవరం ప్రాథమిక ఉన్నత పాఠశాలను ప్రభుత్వం హైస్కూల్ స్థాయికి శ్రేణికరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ నియమించడం వల్ల ఇకపై డెలివరీ కేసులు చూడడం జరుగుతుంది అని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ హరిప్రసాద్ సభ దృష్టికి తెచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా దీనిపై దృష్టి సారించి డెలివరీ కేసుల లక్ష్యాలను సాధించడానికి సహకరించాలన్నారు. వీకేఆర్వై కాలనీ రోడ్డుకు ఇరువైపులా గ్యాస్ పైప్ లైన్లు తవ్వకాలు వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నట్టు రాజగోపాలపురం సర్పంచ్ మధురాజు సభ దృష్టికి తెచ్చారు. పైగా గోతులు తీసి రెండు మూడు నెలలు కూడా అలాగే వదిలేయడం వల్ల ఇప్పటికే పలువురు ప్రాణాలు గాల్లో కలిసిపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా రోడ్లు భవనాల శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, తదితర శాఖ అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టడం పట్ల ఎంపీపీ ప్రతిమ సీరియస్ అయ్యారు. ప్రతిసారి కొందరు అధికారులు గైర్హాజర్ కావడంపై నోటీసులు జారీ చేయాలని పరిపాలన అధికారి త్రివిక్రమరావు కోరారు. ఇందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్కు పంపాలన్నారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాగభూషణం, వెలుగు ఏపిఎం డాక్టర్.డాంగే యాదవ్, కోఆర్డినేటర్ శివకుమార్, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ భాను ప్రకాష్, మండల పరిషత్ ఏఐ ఇబ్రహీం ఖాన్, ఇరిగేషన్ ఏఈ ప్రభాకర్ రెడ్డి, దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి హర్షవర్ధన్, వైస్ ఎంపీపీ సరోజినీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, ఎంపీటీసీలు సెల్వి, బాలయ్య, పలువురు సర్పంచులు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మకు పట్టు వస్త్రాల పంపిణీ



**సత్యవేడు - ఆంధ్రనాడు, జూన్ 11:** సత్యవేడులో గంగమ్మ జాతరకు గత 3 సంవత్సరాలు ఆనవాయితీగా నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి పట్టు వస్త్రాలు, అమ్మవారికి సారెగా పసుపు, కుంకుమ గాజులు, పసుపు దారములు, పండ్లు, ప్రత్యేకంగా పూలమాల, లడ్డు ప్రసాదములు ఏర్పాటు చేసి సత్యవేడు బజారు వీధిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం చేతులమీదుగా ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లత సమక్షంలో ఆలయ అర్చకులు, సిబ్బందితో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రం సారెను భాజా భజంత్రీలు, అర్చకుల వేద మంత్రాలు, బాణసంచాల నడుమ అంగరంగ వైభవంగా తీసుకువెళ్లి సమర్పించారు. అనంతరం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలం మాట్లాడుతూ తిరుపతిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరకు వెంకటేశ్వర స్వామి వారి నుండి సారె సమర్పించడం ఎలాగో అదేవిధంగా సత్యవేడు నియోజకవర్గంలో ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నుండి శివపార్వతుల ఆశీస్సులతో సత్యవేడు గంగమ్మ జాతర అంత వైభవంగా జరగాలని ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టడం జరిగినదని గత 3 సంవత్సరముల నుండి సారె సమర్పించే కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని గుర్తుచేశారు. ఇది అలాగే కొనసాగిస్తున్న దేవస్థాన యాజమాన్యం, అర్చకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు గ్రామ పెద్దలు, గంగమ్మ జాతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 70 సంవత్సరాలుగా

# శ్మశాన స్థలం కోసం గ్రామస్థుల ఎదురు చూపులు

**- అంతక్రియలు చేయాలంటే ఒకరి మీద ఒకర్ని పూడ్చాల్సిందే..! - శ్మశానం కోసం స్థలం చూపించండి : సాఫ్ట్ వేర్ కరుణ మొర**





**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, జూన్ 11:** మనిషి జీవితంలో ఎన్నో ఒడిదిడుకులు ఎదుర్కొని జీవితాన్ని సాగిస్తాడు, చివరికి ఒకటి కొర్కొంటాడు నాకు ప్రశాంత మైన జీవితం ఇవ్వలేదు. ప్రశాంత మైన చావు అన్న ఇవ్వు అని కోరుకొంటాడు. ఎన్ని సంపదలు వరించిన చివరికి ఆరు అడుగులు మాత్రమే తన ఇళ్లుగా భావిస్తాడు. అలాంటి ఇల్లు మా గ్రామంలో కరువైంది. సుమారు 70 సంవత్సరాలుగా ఇదే తంతు సాగుతున్నది. 3 సెంట్లు స్థలంలో ఎన్ని శవాలు పూడ్చుమంటారు. మా గ్రామానికి శ్మశాన స్థలం లేదు, శవం పూడ్చాలి అంటే ఇబ్బందికరమైన వాతావరణం. నెలక్కొన్న సమస్యను సంబంధిత అధికారులకు విన్నవించుకొన్న మా గ్రామం గోడు పట్టించుకోలేదని గ్రామస్థులు మండి పడుతున్నారు. చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డిపల్లి మండలంలో గౌనీతిమ్మేపల్లి గ్రామం ఉన్నది. ఈ గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గం సుమారు 1000పై చిలుకు జనాభా ఉన్నారు. జనాభా శాతం ప్రతి ఏటా పెరుగుతూనే ఉన్నది. కానీ ఆ గ్రామానికి చెప్పుకోలేని సమస్య 70 సంవత్సరాలుగా వెంటాడుతున్నది. ప్రభుత్వాలు మారీనా, పాలకులు మారీనా ఆ గ్రామంలో నెలకొన్న సమస్య మాత్రం నీరుకారుస్తున్నారని కాలనీ వాసులు మండి పడుతున్నారు. కాలనీలో ఏవరు మరణించినా అంతక్రియలు చేయాలంటే తల ప్రాణం తోకకు వస్తుంది. ఎందుకంటే శ్మశానం ఉండేది 3 సెంట్లు మాత్రమే 3 సెంట్లల్లో ఎంత మందిని పూడ్చాలి..? చనిపోయిన వారిని పూడ్చడానికి స్థలం లేదు. ఉన్న స్థలంలో గుంత తవ్వితే ఎముకలు బయటకు వస్తున్నాయి. పెద్దలు పండుగ వస్తే చాలు ఎక్కడ పూజలు చెయ్యాలో తెలియక సంబంధిత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. శ్మశానంలో గుర్తుగా వారి తాత, ముత్తతాతలను చూసుకోనే పరిస్థితి కూడ లేదు. మనిషి పుట్టి, ఎన్నో వడిదిడుకులు ఎదుర్కొని చనిపోయేటప్పుడు కూడ ఆరు అడుగుల నెల కరువై తే ఎలా అని ఇబ్బంది పడుతున్నారు. జనాభా శాతం పెరుగుతున్న తరుణంలో డెత్ స్థాయి కూడ అదే రీతిలో ఉంటుందని, మా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సమస్య పరిష్కారం కాక ఇబ్బంది పడుతున్నామని స్థానిక గ్రామ వాసి కరుణ ఆంధ్రనాడు తెలుగు దిన పత్రిక ద్వారా తమ గ్రామంలో నెలకొన్న గోడును వ్యక్తం చేశారు.

# ఈ రహదారిలో ఆదమరిచితే అంతే..!



**కేవీబీపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** మీరు చూస్తున్న ఈ రహదారిలో ఆదమరచి ప్రయాణం చేస్తే నేరుగా యమలోకానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాహన చోదకులు, బాటసారులు ఆవేదన చెందుతున్నారు. కేవీబీపురం మండలంలోని వేములపూడి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న తీర్థాల కాలువ కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకొని పోయింది. కొట్టుకుపోయిన కాలువను గుత్తేదారులు పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. వర్షాలు పూర్తిస్థాయిలో నిలిచిపోయి నెలలు గడుస్తున్న ఇటు అధికారులు గానీ అటు గుత్తేదారులు గాని మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో వాహన చోదకులు, బాటసారులు తరచూ ఆ కాలవలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చంద్రగిరికి అభివృద్ధి పనుల మణిహారం

## - ఎమ్మెల్యే పులివర్తి నాని




**చంద్రగిరి - ఆంధ్రనాడు, జూన్ 11:** అభివృద్ధికి ఆమడ దూరంగా, సమస్యలతో సతమతమవుతూ ఉండిన చంద్రగిరికి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనుల మణిహారాన్ని అలంకరించిందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేయటానికి బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యేకి కూటమి పార్టీల నాయకులు, అధికారలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి పట్టణం బీ.డీ కాలనీ, ద్వారకానగర్ లలో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్ లైన్ లను శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. పట్టణంలో త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మింపజేసి ప్రజలకు త్రాగునీరు అందించారు. బుధవారం చంద్రగిరి పట్టణంలో సుమారు 3 కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాంట్రాక్టర్ చేసిన పనుల నాణ్యతను పరిశీలించి ఎమ్మెల్యే సంతృప్తిని వ్యక్తం చేసారు. ప్రజల దాహం తీర్చటానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రగిరిలో ప్రజలు తన దృష్టికి తీసుకొని వచ్చిన మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలను ఎమ్మెల్యే నాని అధికారులకి తెలిపి అంచనాలు తయారుచేసి, ప్రతిపాదనలు పంపాలని కోరారు. అనంతరం చంద్రగిరిలో నిర్మాణంలో ఉన్న గోవిందధామం పనులను కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ మీరు తిరగ రాసిన చారిత్రాత్మక విజయంతోనే ఈ అభివృద్ధి పనులకు నడకల నుంచి పరుగులు నేర్పుతున్నట్లు వివరించారు. మనందరం కలిసి మెలిసి పరస్పరంతో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్ రూప రామమూర్తి, కూటమి పార్టీల నాయకులు నాయకులు సుబ్రమణ్యం నాయుడు, గౌస్ బాషా, రమేష్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, ఏజిపల్లి బాల, సింగు సుధా కొత్తపల్లి సునీత, నాయుడమ్మ, పెద్ద ఎత్తున నాయకులు, యువత, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూన్ 11:** సిమెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రేణిగుంట మండలం గాజుల మన్యం, తిరుచానూరు, పూడి రోడ్డు నుండి ఏఆర్ రోడ్డు వరకు వయా విప్పమాన పట్టేడ వరకు కోటి 17 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో కూడిన బిటి రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక అధికారులు, నాయకుల సమన్వయంతో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే. ముందుగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బీటీ రహదారుల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గడచిన నెలలోనే శ్రీకాళహస్తి నియోజవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే తుడా చైర్మన్ తో భేటీ అయ్యి రేణిగుంట పట్టణానికి తుడా వారి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణం పై దృష్టి సారించలేదని గాలికి వదిలేసారు అన్నారు. రోడ్డుపునర్ నిర్మాణం శంకుస్థాపన ప్రారంభించిన బీటీ రోడ్డు పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే రేణిగుంట మండలంలోని అనేక చోట్ల సీసీ రోడ్లు,మురికి కాలువ నిర్మాణంలో పారిశుద్ధ్య పనులు కూడా త్వరలోనే చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# కృషి విజ్ఞాన కేంద్రంలో వికసిత్ సంకల్ప అభియాన్



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూన్ 11:** రేణిగుంట మండలంలోరాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ ఆధునీకరణ ద్వారా రైతు సాధికారత కోసం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు చెప్పారు. ఈ సందర్భంగా గుత్తివారిపల్లి, ఆర్ మల్లవరం గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని పంట సాగులో ఆధునిక శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా భూసార పరీక్ష ఫలితాలు అనుసరించి ఎరువులు వినియోగించు కోవాలన్నారు. అంతే తప్ప ఇష్టానుసారం భూమికి ఎరువులు వేస్తే పంట దిగుబడులకు నష్టం తప్పదు అన్నారు. డ్రోన్ వాడకం, వాటి ఉపయోగాలు గూర్చి తెలిపారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గూర్చి వివరించారు. మంజునాథ్, క్రీడా శాస్త్రవేత్త మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా వుండాలంటే సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను అవలంబించటం ద్వారా అధిక ఆదాయం సాధ్యమవుతుందని తెలిపారు. తర్వాత కెవికె శాస్త్రవేత సుధాకర్ మాట్లాడుతూ మామిడి, కూరగాయల మరియు పూల తోటలలో ఆధునిక సాగు పద్ధతుల గూర్చి వివరించారు. తర్వాత డా.త్రివేణి, పశువైద్య విశ్వవిద్యాలయ అధ్యాపకులు మాట్లాడుతూ పశువులు, గొర్రెల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. తర్వాత వేణుగోపాలరావు వ్యవసాయ అధికారి, జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి వారు మాట్లాడుతూ వరిలో సాగు యాజమాన్య పద్ధతుల గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త సుధాకర్, డా.మంజునాథ్, క్రీడా శాస్త్రవేత్త, హైదరాబాద్, వేణుగోపాలరావు, వ్యవసాయ అధికారి, డి ఆర్ సి, తిరుపతి, పశువైద్య విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా.త్రివేణి వ్యవసాయ, ఉద్యాన సహాయకురాలు ధనశేఖర్, లహరి ప్రియ, హెలన్, రైతులు పాల్గొన్నారు.

# అనుపల్లెలో వైభవంగా గంగ జాతర

## - సాముగరిడీల కత్తులకు రాగలరాయి కుండలను వేలాడుతీసి మహా అద్భుతకార్యం




**రామచంద్రాపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** రామచంద్రాపురం మండలంలోని అనుపల్లె గ్రామంలో బుధవారం గంగ జాతరను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి బంకమట్టిని సేకరించి అమ్మవారి ప్రతిమను తయారు చేశారు. ప్రత్యేక వాహనంలో ఉంచి బుధవారం ఉదయం వేకువజామున గంగమ్మ అమ్మవారి ఊరేగింపు జరిపారు. అనుపల్లి గ్రామంలో 25 సంవత్సరాల తర్వాత గంగ జాతరను నిర్వహించారు. మంగళవారం రాత్రి చల్లాకుండా, దున్నపోతును ఊరేగింపు చేశారు. అనంతరం బంక మట్టితో గంగమ్మ తల్లి ప్రతిమను ప్రతిష్ట చేశారు. బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంబల, డప్పులు వాయిస్తరీ గ్రామంలో వూరేగింపు నిర్వహించారు. అనుపల్లి గ్రామంలో పూర్వీకుల నుండి జాతర సందర్భంలో సాము గరిడీల కత్తులకు ఎలాంటి ఆధారం లేకుండా నేసనూరు చింపిరయ్య, అమ్మవారి మహిమతో తన మంత్ర ప్రభావాలతో 15 అడుగుల ఎత్తులో రెండు రాగల రాయిలు, రెండు కుండలలో నీరు నింపి సాము కత్తులకు నిమ్మకాయలను ఏర్పాటుచేసి కుండలో పెట్టి వేలాడదీయడం ఆనవాయితీ వస్తూ ఉంది. గతంలో నేసనూరు చింపిరయ్య, పిచ్చయ్య, గురవయ్యలు చేసేవారు. వారి మరణాంతరం బుధవారం నిర్వహించిన గంగ జాతరల్లో తన పూర్వీకుల నుండి నేర్చుకున్న మంత్ర శక్తితో రాంపూరి దొరస్వామి, నేసనూరు భాస్కర్ రెండు మట్టి కుండలు, రాగలరాయిని మంగళవారం రాత్రి వేలాడ తీశారు. ఇది గంగ జాతరలో మహా అద్భుత కార్యక్రమంగా నిలిచింది. భక్తులందరినీ ఆకట్టుకుంది. ఈ అద్భుతాన్ని చూసి, నేటి సాంకేతిక యుగంలో కూడా ఇలాంటి మంత్ర శక్తులు పనిచేస్తున్నాయా అంటూ అందరూ నివ్వెర పోయారు. గంగమ్మకు పలువురు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.

## కేంద్ర మంత్రికి స్వాగతం



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూన్ 11:** కేంద్ర మంత్రి రాక సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను తిరుపతి ఎయిర్పోర్ట్ లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోల్ ఆనంద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా గజమాలవేసి స్వాగతం పలికారు. అనంతరం కేంద్రమంత్రి రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో తిరుపతికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్ తోపాటు సామంచి శ్రీనివాస్, రాజా రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ జాతర వేడుకలు



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూన్ 11:** రేణిగుంట సమీపంలోని రామకృష్ణాపురం కాలనీలో అంకాలమ్మ అమ్మవారి జాతర మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రేణిగుంట మండలం రామకృష్ణాపురం కాలనీలో మంగళవారం రాత్రి అంకాలమ్మ పరమేశ్వరి జాతర మహెూత్సవానికి ఆహ్వానం మేరకు అమ్మవారి దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోల ఆనంద్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, వల్లంశెట్టి గోపాలకృష్ణ, శీను పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు జాతర నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజా రాయల్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన తేజశ్రీ



**కుప్పం - ఆంధ్రనాడు, జూన్ 11:** రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థిని తేజశ్రీని కుప్పం మున్సిపల్ కమిషనర్ ర్ శ్రీనివాసరావు అభినందించారు. విశాఖపట్నంలో ఈ నెల 16 న యోగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు ఎంపికైన చిన్నారిని అభినందించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... చిన్నతనం నుండి యోగ పట్ల ఆసక్తి పెంచుకొని ఉత్తమ ప్రతిభ కనపరిచినందున రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నారి ఎంపికైందని చెప్పారు. యోగ నిత్య జీవితంలో ఒక భాగం గా మార్చుకుని నిరంతర సాధన చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చిన్నారిని ఆయుష్ డాక్టర్ డి హేమలత, యోగ మాస్టర్ బి పవిత్ర తదితరులు అభినందించారు.

## గణిత శాస్త్రంలో రేఖకు పీహెచ్‌డీ ప్రదానం



**కార్వేటి నగరం - ఆంధ్రనాడు, జూన్ 11:** కార్వేటి నగరం మండలం ఆర్ కేవిబి పేట గ్రామానికి చెందిన శివాల హేమంత్ కుమార్ రెడ్డి సతీమణి రేఖా బెంగళూరు సిటీ యూనివర్సిటీ నుంచి గణిత శాస్త్ర విభాగానికి గాను పీహెచ్‌డి పట్టాను యూనివర్సిటీ వారు నుండి అందుకున్నారు. ఎం ఇఎస్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ అచల ఎల్ నర్గుండ్ మార్గదర్శకత్వంలో, రేఖా 'స్టడీ అఫ్ నాన్ –న్యూటోనిన్ ఫ్లూయిడ్ ఫ్లో ప్రోబ్లెంస్ బై హెూమోటొపీ ఎనాలిసిస్ మెథడ్' అనే అంశంపై పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిటీ యూనివర్సిటీ నుండి పీహెచ్ డి పట్టా పొందడం సంతోషంగా ఉందని అన్నారు. శివాల రామ్మూర్తి రెడ్డి కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## అన్నదాత సుఖీభవకు ఈకేవైసీ తప్పనిసరి

**పెద్దపంజాణి - ఆంధ్రనాడు, జూన్ 11:** అన్నదాత సుఖీభవకు సంబంధించి రైతు సేవ కేంద్రాల పరిధిలో వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని తాజా జాబితా రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉందని, తుది జాబితాలో పేర్లు ఉన్న ప్రతి యొక్క రైతు విధిగా తమ భూమి ఉన్న రైతు సేవ కేంద్రాలకు వెళ్లి తప్పకుండా వేలి ముద్ర వేసి ఈకేవైసీ చేసుకోవాలని ఏఓ రఖీబా తెలిపారు. ఈకేవైసీకీ 13 వ తేదీ ఆఖరిరోజు అన్నారు. ఈకేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇంకా చాలా మంది రైతులు ఏపీఎఫ్ఆర్(రైతు ఐడీలు) చేసుకోలేదని వారు కూడా విధిగా తమ భూమి గల రైతు సేవ కేంద్రాలకు వెళ్లి తప్పకుండా రైతు ఐడీలు నమోదు చేసుకుని అన్నదాత సుఖీభవకు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**- జేసీ శుభం బన్సల్**



**కేవీబీపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. బుధవారం కేవీబీ పురం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖ దేనిని ఆదేశించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం కార్యాలయంలోని పెండింగ్లో ఉన్న రికార్డులు పనులను త్వరగా తిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ మధుసూదన్ రావు, డిటి వసంతరావు, ఆర్ ఐ కరుణాకర్, వీఆర్వోలు సర్వేలు పాల్గొన్నారు.

## పాఠశాలలకు చేరిన విద్యా మిత్ర కిట్లు

**- నేటి నుంచి సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**



**తంబళ్లపల్లి - ఆంధ్రనాడు, జూన్ 11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ విద్యా మిత్ర కిట్లు తంబళ్లపల్లి మండలంలోని 69పాఠశాలలకు పంపిణీ చేసినట్టు మండల విద్యా శాఖాధికారులు త్యాగరాజు, నాగ సుబ్బారాయుడు తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంబం రోజునే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. విద్యా మిత్ర కిట్లలో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు, యూనిఫారం బూట్లు ఉంటాయన్నారు. విద్యార్తులు విద్యా మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని సూచించారు. అదేవిదంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలలకు సన్న బియ్యం పంపిణీ చేసినట్టు తెలిపారు. నేటి నుంచి విద్యార్థులకు సన్న బియ్యంతో వండిన నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఅర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

**శాంతిపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** మండల పరిధిలోని రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పెట్టుబడి సాయం అందుకోవడానికి తప్పని సరిగా ఈకేవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అప్పోజీ తెలిపారు. మండలంలో ఈ రోజు వరకు మొత్తం రైతులు 8776 అన్నదాత సుఖీభవ అర్హతగల రైతులు ఉన్నారు కనుక రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది ద్వారా ప్రతి ఒక్కరూ ఈకేవైసి చేసుకోవాలని అర్హుల పేర్లు అంతా రైతుసేవాకేంద్రాలలో వివరాలు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఈకేవైసి అయ్యేవిదంగా ప్రభుత్వ పథకం అమలుకు రైతుల సమాచార నిమిత్తం తెలియపరుస్తున్నా మన్నారు. ఆఖరి తేదీ ఈ నెల 13 గా తెలిపారు. మరికొన్ని రోజుల వరకు పొడిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరమహంస యోగానంద విద్యాలయంలో యోగాంధ్ర ఉత్సవాలు



**శాంతిపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో యోగాంధ్ర ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నెలరోజుల యోగాంధ్ర ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ పరమాంస యోగానంద విద్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులకు యోగ అనేది దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే మన ఆరోగ్యం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులచే విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ పార్థీవులు యోగాసనాలను వేయించి వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# అన్ని విధాలా అభివృద్ధే కూటమి ప్రభుత్వ అభిమతం



**రామచంద్రాపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** గ్రామస్థాయి నుంచి అన్ని విధాల అభివృద్ధి నిర్వహించటమే కూటమి ప్రభుత్వం యొక్క అభిమతం అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాట రామచంద్రాపురం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా సి రామాపురం పంచాయతీలోని కోదండ రామాపురంలో పది లక్షల రూపాయలకు పైగా అంచనాలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కూటమి పార్టీల నాయకులు, యువత, మహిళలు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని ఆలయంలో మొక్కులు తీర్చుకొని కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాలనే పునాదులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజల అధిస్తం మేరకు తమ దృష్టికి తీసుకుని వచ్చే ప్రతి సమస్యను అధికారులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి విచ్చేస్తున్నట్లు తెలియజేశారు. అందరి కృషి ఫలితమే నేటి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు అని తెలిపారు. మనమంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమని మనకు ఎలాంటి బేసిజాలు అవసరం లేదని అందరం కలిసికట్టుగా మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మీరంతా పార్టీ విజయానికి కృషి చేశారని, మీ సంక్షేమానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఇది మంచి ప్రభుత్వమని మీకోసం పనిచేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి చినబాబు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొట్టే నర్సింహారెడ్డి, గిరి నాయుడు, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కోరా హరి ప్రసాద్, యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొట్టే ధనంజయ రెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, రామిరెడ్డి, కొట్టే ముద్దు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు హరి, కిషోర్, రంజిత్ కుమార్ రెడ్డి, పలువురు నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా ఎర్రగుంట్ల గంగమ్మ జాతర

**- జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారాకనాథ రెడ్డి**





**తంబళ్లపల్లి - ఆంధ్రనాడు, జూన్ 11:** తంబళ్లపల్లికి సమీపంలోని తంబళ్లపల్లి-శివపురం రహదారిలో పంట పొలాల్లో వెలసిన ఎర్రగుంట్ల గంగమ్మ జాతరను బుధవారం గ్రామస్తులు భక్తిశ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం మహిళలు భక్తి శ్రద్దలతో డప్పు వాయిద్యాల నడుమ తంబళ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాల, రాగిమాను కూడలి వద్ద, విశ్వనాథ వీధిలో వెలసిన సాసవలమ్మలకు గంగాభిషేకం చేసి పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలోని మహిళలంతా కలసి సామూహికంగా పలు పుష్పాలతో సుందరంగా అలంకరించిన ఎడ్ల బండితో సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తంబళ్లపల్లి నుంచి అలయం వరకు కాలినడకన ఊరేగింపుగా వెళ్లి భక్తి శ్రద్దలతో అమ్మవారికి దీలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తంబళ్లపల్లి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి గ్రామాలు పాడిపంటలతో సుభీక్షంగా వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేసారు. గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు వుంటాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారాకనాథ రెడ్డి జాతరలో పాల్గొన్నారు. వైసీపీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు మేళతాళాలు బాణా సంచా పేలుళ్ల నడుమ ఘన స్వాగతం పలికారు. పలు పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన చాందినీ బండికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం నాయకులు, ప్రజల కోరిక మేరకు ఎడ్ల బండిని తోలారు.

# ఆటోనగర్‌ను పరిశుభ్రంగా ఉంచుతాం

**- కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జూన్ 11:** ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు నిర్వహించే ప్రాంతాలను నగరపాలక సంస్థ, ఐలా అధికారులతో కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల ఎక్కడపడితే టైర్లు, వాహనాల విడి భాగాలు పడేసి అపరిశుభ్రంగా ఉండడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన ప్రాంతం అయిన ఆటో నగర్ అపరిశుభ్రంగా ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసినా, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లోని దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. చెత్త కాల్చడం వంటివి చేయకుండా చూడాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. స్థానికులు, దుకాణదారుల కోరిక మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం, రోడ్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట ఐలా కమిషనర్ రాంబాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజీ, డి.ఈ.లు రమణ,శిల్ప తదితరులు ఉన్నారు.

# డబుల్ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని - ఆర్డీవో రామ్మోహన్ రావు**



**యర్రావారిపాలెం - ఆంధ్రనాడు, జూన్ 11:** గత ఎన్నికల సమయంలో ప్రజలకు మాట ఇచ్చాము కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపు మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యగా ఉన్న వైవి పాలెం నుండి అప్పిరెడ్డిగారిపల్లి వరకు 5 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు వేయించామన్నారు. డబల్ రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ రావు హాజరయ్యారు.

ప్రత్యేక పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించి రోడ్డును ప్రారంభించారు. డబల్ రోడ్డు ప్రారంభోత్సవ అనంతరం రోడ్డు ప్రక్కన ఉన్న దేవాలయ ఆవరణలో ఎమ్మెల్యే ఆర్డీవో మొక్కలు నాటారు. మండలంలోని తలకోన వాటర్ ఫాల్స్ నీటిని వృధాగా పోనివ్వమని ఎమ్మెల్యే అన్నారు. మండలం లోని చెరువులకు నీళ్లు నింపుతూ చిన్నగొట్టిగల్లు చెరువుకు అనుసంధానం చేసే విధంగా చర్యలు చేపడుతాం అన్నారు. రైతులకు సాగు, త్రాగు నీటి కొరత లేకుండా అన్నీ విధాలుగా చర్యలు చేపడతాం అన్నారు. ఇందు కోసం 20 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపాం అని ఎమ్మెల్యే తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం చెప్పిన ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేస్తామని తెలిపారు. మండలంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలన్నీ నాకు తెలుసు. వీలైనంత త్వరగా వాటిని కూడా పరిష్కరిస్తాం ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

# నిరంతర యజ్ఞంగా టీటీడీ అన్నప్రసాద వితరణ

**- దాత రూ. 44 లక్షలతో రోజంతా అన్నప్రసాద వితరణ - రోజుకు 2.5 లక్షల మందికి అన్నప్రసాద వితరణ**





**తిరుమల - ఆంధ్రనాడు, జూన్ 11:** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టిటిడి నిరంతర యజ్ఞంగా అన్నప్రసాద వితరణ ఉచితంగా చేస్తోంది. 1985, ఏప్రిల్ 6న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు చేతులమీదుగా టిటిడి ప్రారంభించింది. తదుపరి 1994, ఏప్రిల్ 1న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం ట్రస్టుగా, తర్వాత దీనిని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా నామకరణం చేశారు. మొదటగా తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరిగేది. ఇప్పటి వరకు శ్రీ వైంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు దాతలు దాదాపు రూ. 2,190 కోట్ల విరాళాలను అందించారు. ఎందరో దాతలు ఇచ్చిన నిధులతో నిర్విరామంగా అన్నప్రసాద వితరణ సాగుతోంది. వ్యక్తిగతంగా దాతల పుట్టిన రోజు, దాతల కుటుంబ సభ్యుల పేర్లతో, దాతల ట్రస్ట్ లు, కంపెనీల పేరుతో రూ.44 లక్షలు అందించవచ్చు. శ్రీవారి పుట్టిన రోజు అయిన శ్రవణా నక్షత్రం, శ్రీ పద్మావతీ అమ్మవారి పుట్టిన రోజు అయిన ఉత్తరషాఢ నక్షత్రం, పంచమితీర్థం, వైకుంఠ ఏకాదశి, శ్రీవారి, శ్రీపద్మావతీ అమ్మవారి ప్రత్యేక రోజులలో కూడా దాతలు విరాళంగా అందించవచ్చు. రూ. 44 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులు ప్రత్యేకంగా అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని టిటిడి కల్పించింది. విరాళం అందించే దాతల పేరును తిరుమల వెంగమాంబ అన్నప్రసాద భవనంలోని డిస్ ప్లే బోర్డులో ప్రదర్శిస్తారు. అదేవిధంగా ఒకరోజు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్నం భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తారు. తిరుమల, తిరుపతి, ఒంటిమిట్టలోని టిటిడి అన్నప్రసాదాలు వితరణ కేంద్రాల నుండి రోజుకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి సుమారు 2.5 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. దాతలు రూ.44 లక్షలు అన్నప్రసాద వితరణకు విరాళం అందిస్తే, ఆ రోజంతా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1లోని 20, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ - 2లోని 31 కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరిలోని 9 కంపార్ట్ మెంట్లు, ఏటీసీ, ఎంబీసీ, టిబీసీ, పీఏసీ - 2, పీఏసీ - 4 కేంద్రాలు, శిలాతోరణం, కృష్ణతేజ వరకు బయటి క్యూలైన్లు, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్సులు, శ్రీగోవిందరాజ స్వామి ఆలయ అన్నప్రసాదరణ వితరణ కేంద్రం, రుయా ఆస్పత్రి, స్విమ్స్, మెటర్నిటి ఆస్పత్రి, బర్డ్, ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనం, ఒంటిమిట్టలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాద వితరణ చేస్తారు. ప్రతి రోజూ టిటిడిలో అన్నప్రసాదాల తయారీ, పంపిణీకి సుమారు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు. అన్నప్రసాదాలు విభాగంలో పలువురు శ్రీవారి సేవకులు సేవలు అందిస్తున్నారు. తద్వారా భక్తులు నుండి టిటిడి అన్నప్రసాదం విభాగం విశేష ఆదరణ పొందుతోంది.

# వైభవంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం


**- స్వర్ణ కవచంలో మెరిసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు**




**తిరుమల - ఆంధ్రనాడు, జూన్ 11:** తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ పద్మావతీ అమ్మవారి తెప్పోత్సవాలు

**- గరుడ వాహనంపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు**

**తిరుచానూరు - ఆంధ్రనాడు, జూన్ 11:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిశాయి. ఐదోరోజుల పాటు తెప్పోత్సవాలను నిర్వహించారు. చివరి రోజు పద్మ సరోవరంలో శ్రీ పద్మావతీ అమ్మవారు తెప్పపై ఏడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు.

మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. **గరుడ వాహనంపై శ్రీ పద్మావతీ అమ్మవారు:** అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గరుడ వాహనంపై ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్య మిత్ర కిట్ల పంపిణీ



**కేవీబీపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ( సర్వేపల్లి రాధాకృష్ణ ) విద్య మిత్ర కిట్లను మండల అభివృద్ధి అధికారిని మాలతి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభతరమైన, నాణ్యమైన విద్యను బోధించడం కొరకు కూటమి ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని దిగుమతి చేసుకున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, సిఆర్పిలు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న ఈచెర్‌వాహనం

**- ట్రాక్టర్ డ్రైవర్ మృతి**



**బంగారుపాళ్యం - ఆంధ్రనాడు, జూన్ 11:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి ఫ్లయ్ ఓవర్ సమీపంలో నందిని హొటల్ ఎదురుగా జాతీయ రహదారిపై బుధవారం ఉదయం యాదమరి మండలం సీఆర్ కండిగ గ్రామానికి చెందిన మణిరెడ్డి మామిడి కాయలు తన ట్రాక్టర్‌లో తొలుకొని బంగారుపాళ్యం ఉన్న మండిలో దింపేసి తిరిగి ఇంటికి వస్తూ ఉంటే, ఈచేర్ వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో ట్రాక్టర్‌ను వెనుక ఢీకొనడంతో అతను ఎగిరి రోడ్డుపై పడడంతో ఈచేర్ వాహనం డ్రైవర్ తప్పించుకొని వెళ్లి పోవాలని అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి, మణిరెడ్డి తలపై తొక్కించి వేయడంతో అక్కడిక్కడే మరణించడం జరిగింది. ట్రాక్టర్‌లో ఉన్న ఇంకొకరికి స్వల్ప గాయాలయ్యాయి. పరారీలో ఉన్న ఈచేర్ వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

## పొదిలిలో మహిళలపై దాడి..!

**- దాడి చేసిన వైసీపీ సైకోలను వెంటనే అరెస్ట్ చేయాలి**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్**



**అమరావతి - ఆంధ్రనాడు, జూన్ 11:** ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ పేటీఎం బ్యాచ్ సైకోలు రాళ్లతో దాడి చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పొదిలిలో మహిళలపై వైసిపి సైకోలు దాడి చేయడం సిగ్గుచేటని మహిళలపై జగన్ కు ఎందుకు విద్వేషం అని ఆయన ప్రశ్నించారు. జగన్, భారతిలు మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైసిపి సైకోలు మహిళలపై రాళ్లుతో దాడి చేసిన వైసీపీ సైకోలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన ప్రకాశం జిల్లా పోలీస్ అధికారులను కోరారు. మహిళలపై జరిగిన రాళ్లు దాడిపై జగన్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి స్వాగతం



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జూన్ 11:** భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విమానాశ్రయ సలహా కమిటీ సభ్యుడు డాక్టర్ పి.సి రాయులు బుధవారం తిరుపతి పర్యటనకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని తిరుపతి విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి సీడీపీవోగా సుజాత



**తంబళ్లపల్లి - ఆంధ్రనాడు, జూన్ 11:** తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు నూతన సీడీపీఓ(చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆఫీసర్) గా సుజాత బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీడీపీఓ నాగవేణి మదనపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టుకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో అదే ఐసీడీఎస్ ప్రాజెక్టులో సీడీపీఓగా విధులు నిర్వర్తిస్తున్న సుజాత బదిలీపై తంబళ్లపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా నూతన సీడీపీఓ సుజాత మాట్లాడుతూ.. తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీడీపీఓను సూపర్ వైజర్లు,సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. కాగా గతంలో తంబళ్లపల్లి సీడీపీఓగా సుజాత చాలా కాలం పాటు పని చేసి అధికారులు, ప్రజాప్రతినిధులచే మన్ననలు పొందారు.

## నేడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ

**శాంతిపురం - ఆంధ్రనాడు, జూన్ 11:** మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు గురువారం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు తాహసీల్దారు శివయ్య ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, అర్డిఓ, ఎయిర్ పోర్ట్ భూసేకరణ అధికారులు, స్థానిక తాహసిల్లారు అధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక తాహసిల్ధారు కార్యాలయ సమావేశ మందిరంలో రైతులతో సమావేశం కానున్నారు. మండల పరిధిలో ఉన్న 33 సొన్నేగానిపల్లి, దండికుప్పం, అమ్మవారిపేట, రెవెన్యూ గ్రామాల ప్రజలు సమావేశానికి హాజరై తమ అభీప్రాయాలను తెలపాలని కోరారు.

## పాత్రికేయుల సమస్యలపై తహసీల్దార్‌కు వినతి



**బంగారుపాళ్యం - ఆంధ్రనాడు, జూన్ 11:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో పాత్రికేయులుగా పనిచేయుచున్న వారి సమస్యలపై బుధవారం బంగారుపాళ్యం మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్నావుల సురేంద్ర, నియోజవర్గ సెక్రెటరీ నాగరాజ, నియోజకవర్గం కోశాధికారి శంకర, కార్యవర్గ సభ్యుడు జ్యోతినాథ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P.,
Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733